

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
ములుగు | భూపాలపల్లి

శనివారం
14 నవంబర్ 2026

పేజీలు - 12





కాంగ్రెస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు

- యువతకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తాం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూర్, నవంబర్ 13 (జనం సాక్షి): యువతే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు అని గుర్తించిన ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో యువతకు అవకాశం కల్పిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ సమక్షంలో ఆత్మకూరు మండలం లోని 15 గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల అధ్యక్షులను పర్మల్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రకటించారు.

వార్త మెయిన్ 7లో

బయట డాక్టర్ల బోర్డులు..
లోపల నకిలీ వైద్యుల దందా!





- అర్హత కలిగిన వైద్యుల పేర్లతో ప్రజలకు మోసం...
- ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి
- వివరాలు వెల్లడించిన టీజీఎంసి వైద్య బృందం

వరంగల్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి) : ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతూ, అర్హత కలిగిన వైద్యుల పేర్లు, మెడికల్ రిజిస్ట్రేషన్ నంబర్లను అడ్డుపెట్టుకుని అర్హత లేని వ్యక్తులతో వైద్య చికిత్సలు అందిస్తున్న క్లినిక్‌లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కొరడా ఝుళిపించింది. గురువారం సాయంత్రం హనుమకొండలోని రెడ్డి కాలనీ, రాయపుర, ఇందిరా నగర్ ప్రాంతంలో టీజీఎంసి వైద్య బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో పలు క్లినిక్‌లలో అధికారులు సైతం విస్తుపోయే వైద్య కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి.

వార్త మెయిన్ 7లో



రాజకీయ జోక్యం వల్లే సింగరేణి సమస్యలు పెండింగ్..

- బొగ్గు బ్లాకులను ప్రైవేటుకు ఇస్తే సహించం : ఏఐటీయూసీ నేతలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సహించబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లిలోని ఇల్లందు క్లబ్ లో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. మందమర్రి సమీపంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ కు కేంద్రం టెండర్లు పిలిచిందని, ఈ నెల 17న ఖరారు కానున్నాయని తెలిపారు. ఈ టెండర్లలో సింగరేణికే ప్రాధాన్యం ఇవ్వాలని, రాజకీయ జోక్యం వల్లే కార్మిక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. భూపాలపల్లికి కీలకమైన పీవీ నరసింహారావు ఓపెన్ కాస్ట్ గని 2027-28 నాటికి రావాల్సి ఉన్నా రామప్పకు ముప్పు అనే సాకుతో ఆలస్యం అవుతోందని విమర్శించారు. కైరిగూడ, ఐకే గనులకు ఇబ్బంది లేనప్పుడు ఆరు కిలోమీటర్ల దూరంలోని రామప్పకు ముప్పు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ గని సాధనకు మంత్రి సీతక్కను కలుస్తామని, అవసరమైతే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు 60 వేల కోట్లకు చేరాయని, వీటి సాధనకు ఉద్యమిస్తామన్నారు. ఈ నెల 17,18,19 తేదీల్లో అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో నాయకులు సారయ్య, వీరభద్రయ్య, వైవి రావు, సమ్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత
- ఐనవోలు పోలీస్ స్టేషన్ తనిఖీ

ఐనవోలు నవంబర్ 13 (జనం సాక్షి) : ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అన్నారు. శుక్రవారం ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ కి పోలీసు అధికారులు పూల మొక్కలను అందించి స్వాగతం పలుకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ కొబ్బరి మొక్కను నాటారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని, సూచించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి పవిత్ర పుణ్యక్షేత్రము ఉన్న కారణంగా, ఇక్కడికి వచ్చే భక్తుల మనోభావాలను, ఆచారాలను, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా, పోలీసు శాఖ ప్రతిష్టను కాపాడుకుంటూ, భక్తులకు, మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సిబ్బంది వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామునూరు ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ సంతోష్, ఐనవోలు ఎస్ఐ అశోక్, సంగెం ఎస్ఐ వంశీకృష్ణ, పర్వతగిరి ఎస్ఐ రాజ్‌కుమార్ ఐనవోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరాటంతో కదిలిన యంత్రాంగం

పనులు పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



నల్లబెల్లి, నవంబరు 13(జనంసాక్షి): రైతుల సాగునీటి సమస్య పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం, ఆందోళనల హెచ్చరికతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం దిగివచ్చాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారి వద్ద ప్రారంభమైన రంగయ్య చెరువు రిజర్వాయర్ ప్రాజెక్టు కుడి కాలువ పనులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సారంగ పని మాట్లాడుతూ...కుడి కాలువ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కాలువలు, పైప్‌లైన్ల నిర్మాణ పనులను మెగా కంపెనీ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు ఎట్టకేలకు ప్రారంభించడం హర్షణీయమన్నారు. 2009లో టెండర్లు దక్కించుకుని పనులు చేపట్టిన మెగా ఇంజినీరింగ్ సంస్థ ఇప్పటికీ నిర్మాణాలను పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతుల సమస్యలపై పలుమార్లు ప్రశ్నించినా అధికారులు, కాంట్రాక్టు సంస్థలు పట్టించుకోలేదని విమర్శించారు. సాగునీటి పనులను తక్షణమే ప్రారంభించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ హెచ్చరించడంతో అధికారులు స్పందించి పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలపై పోరాడితేనే పాలక యంత్రాంగంలో కదలిక వస్తుందని, రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. పనులు ప్రారంభించడంతో సరిపెట్టకుండా కాలువలు, పైప్‌లైన్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పనుల్లో మళ్లీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రైతులు, ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని, సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని బానోత్ సారంగపాణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్, మండల నాయకులు మంద రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీ, వాటర్ కూలర్ అందజేత



నల్లబెల్లి, నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని రంగాపురం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు అదానీ గ్రూప్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం స్మార్ట్ టీవీ, వాటర్ కూలర్‌ను విరాళంగా శుక్రవారం అందజేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అనురాధ ముఖ్య అతిథులుగా పాల్గొని వాటిని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆధునిక విద్యాబోధనలో భాగంగా విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు స్మార్ట్ టీవీ, ఆరోగ్యకరమైన తాగునీటి సౌకర్యం కోసం వాటర్ కూలర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన అదానీ గ్రూప్ ఆఫ్ ఇండియా సభ్యుడు పెద్దింటి శివప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు స్వరాజ్యం, రాము, సహోర, జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపయ్యపేటలో ఖేత్ బచావో అభియాన్‌పై అవగాహన

నర్సంపేట ఏడిఏ శ్రీనివాస్



చెన్నారావుపేట, నవంబర్ 13 (జనం సాక్షి): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులకు శుక్రవారం అవగాహన సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే యాసంగి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎల్ నినో ప్రభావం, జీరో వరి సాగు ప్రాముఖ్యత, పంట అవశేషాలను నేలలో కలియదున్నడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో నర్సంపేట ఏడిఏ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలన్నారు.నీటి లభ్యతను అంచనా వేసుకొని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకునే సాగు పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించేందుకు జీరో వరి సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలే పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందని, పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని వివరించారు. రైతులు నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ లింగాల సారంగం, తిమ్మారాయిన్ పహాడ్ జెవివో శ్రవణ్, పంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పశుగ్రాసం సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

ఎకరానికి రూ.14 వేల 23 అందజేత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జునేద్ ఖాన్



చెన్నారావుపేట, నవంబర్ 13 (జనం సాక్షి): పాడి రైతులు పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం(ఐఎఫ్ డి) ను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జునేద్ ఖాన్ కోరారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుపోషణలో రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో పశుగ్రాసం కొరత ఒకటని తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో, వర్షాభావ పరిస్థితుల్లో పచ్చిమేత లభ్యత తగ్గి పశువుల పాల దిగుబడి, ఆరోగ్యం, రైతుల ఆదాయం పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఒక ఎకరం భూమిలో పశుగ్రాసం సాగుకు నమూనా అంచనా ప్రకారం రూ.14 వేల 23 రూపాయల వ్యయం అవుతుందని తెలిపారు. ఇందులో కూలీ ఖర్చు రూ.10 వేల 472, మెటీరియల్ ఖర్చు రూ.3 వేల 551గా పేర్కొన్నారు. ఈ పనులు సంబంధిత పథకం నిబంధనలు, అర్హతలు, ఆమోదాలకు లోబడి చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. ఈ డబ్బులను రైతులకు నేరుగా విబిజిరామ్ పథకం ద్వారా అందిస్తుందని తెలిపారు.

రైతులకు కలిగే ప్రయోజనాలు

ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ సొంత భూమిలోనే పచ్చిమేతను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. అంతేకాక బయట నుంచి మేత కొనుగోలు చేసే ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. పశువులకు నాణ్యమైన పశుగ్రాసం అందించడం వల్ల పశువుల పోషణ మెరుగుపడి పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. నీటి లభ్యతను బట్టి నేపియర్ గడ్డి, గినియా గడ్డి, జొన్న, మొక్కజొన్న, బర్సీమ్ తదితర పశుగ్రాస పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

వర్షాభావ పరిస్థితులను ముందుగానే ఎదుర్కోవాలి

రాబోయే వేసవికాలం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఇప్పటి నుంచే పశుగ్రాస నిల్వల పై దృష్టి సారించాలని సూచించారు. వరి గడ్డి, మొక్కజొన్న కాండాలను వృథా చేయకుండా నిల్వ చేసుకోవాలని అవసరాన్ని బట్టి ఎండుమేత, సైలేజ్ తయారు చేసుకోవాలని తెలిపారు.

చెన్నారావుపేట మండల రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి

పశువులు కలిగి ఉండి, పశుగ్రాసం సాగుకు అనువైన భూమి, నీటి సౌకర్యం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హతలు, దరఖాస్తు విధానం, పనుల మంజూరు తదితర వివరాల కోసం సంబంధిత గ్రామపంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి పాడి రైతు తన పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని సాధ్యమైనంత వరకు సొంతంగా తమ భూముల్లో ఉత్పత్తి చేసుకోవాలన్నారు.పశుగ్రాసం అందుబాటులో ఉంటే పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని పాల ఉత్పత్తి పెరుగుతుందని రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందని డాక్టర్ జునేద్ ఖాన్ పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం 9121213653 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



నర్సంపేట నవంబర్ 13 (జనం సాక్షి) నర్సంపేట పట్టణం లోని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై. డి.నిహారిక ను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అయిన గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, నాగేల్లి సారంగం గౌడ్, కాసుల వెంకటాచారి, కొమురయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామిలు మాట్లాడుతూ మహిళల, ఆడపిల్లల రక్షణ కు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరినారు .ఈ సందర్భంగా ఎస్ఐ నిహారిక మాట్లాడుచు ఎల్లవేళలా మహిళల, ఆడపిల్లల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారని వారి పేర్కొన్నారు

శ్రీ సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు





చెన్నారావుపేట, నవంబర్ 13 (జనం సాక్షి): కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. శుక్రవారం భ్రమరాంబ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామిని ఆలయ అర్చకులు భిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలను చేపట్టారు. అలాగే నాగేంద్రునికి సర్పదోష పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

నాగులమ్మను దర్శించుకున్న భక్తులు



మల్హర్, నవంబర్ 13(జనంసాక్షి) మండల పరిధిలోని కొయ్యూరు గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న ప్రసిద్ధ నాగులమ్మ దేవాలయంలో, శుక్రవారం రోజు నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయ పరిసరాలలో భక్తుల సందడి నెలకొన్నది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు. మహిళలు, యువత, చిన్నారులు,వృద్ధులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. నాగులచవితి సందర్భంగా పుట్ట లో పాలు పోయడంతో పాటు నాగులమ్మను దర్శించుకుని తరించారు.

గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులపై కేసు నమోదు

బచ్చన్నపేట ఎస్సై ఏ శ్రీకాంత్



బచ్చన్నపేట నవంబర్ 13 (జనంసాక్షి): బచ్చన్నపేట మండల కేంద్రంలోని కొన్నె క్రాస్ రోడ్ సమీపంలోని చింత చెట్ల వద్ద గంజాయి సేవిస్తున్న చిన్నరామన్‌చెర్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, బచ్చన్నపేటకు చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి డి – అడిక్షన్ సెంటర్కు తరలించినట్లు స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంజాయి సేవిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో వారిపై కేసు నమోదు చేసి, ఈరోజు న్యాయస్థానం ముందు హాజరుపరచగా, వారి పునరావాసం మరియు చికిత్స నిమిత్తం డీ–అడిక్షన్ సెంటర్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, ముఖ్యంగా యువతకు బచ్చన్నపేట ఎస్ఐ విజ్ఞప్తి చేస్తూ, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసలైతే ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తు దెబ్బతింటాయని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

అఖిలభారత రైతు సంఘం

36వ మహాసభలను జయప్రదం చేయండి- బెల్లంకొండ



బచ్చన్నపేట నవంబర్ 13 (జనం సాక్షి) ఈనెల నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలోజరిగే భారీ బహిరంగ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేష్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో పడమటి కేశవాపురం గ్రామాలలో అఖిల భారత రైతు సంఘం గోడ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండలో జరిగే ఈ రైతు జాతీయ మహాసభలు దేశ రైతాంగానికి దిశా నిర్దేశం చేయనున్నాయని దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కనీస మద్దతు ధరల చట్టం రైతుల రుణమాఫీ ప్రభుత్వ రంగంలో పంటల కొనుగోలు వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల దాడులు వంటి అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి నల్లగొండలో జరిగే భారీ రైతు బహిరంగ సభను మండలంలోని ప్రతి గ్రామం నుండి రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మినులాపురం ఎల్లయ్య.గంధ మల్ల మనోహర్. గజ్జేల్ రమేష్.బండి నరసింహులు.ఎర్రోళ్ల కనకయ్య.గంధ మల్ల కిష్టయ్య.చెప్పాల నరసింహులు. కనకయ్య. పెంటయ్య. కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పలలో నాగదేవతకు మహిళల ప్రత్యేక పూజలు



దేవరుప్పుల, నవంబర్ 13 (జనంసాక్షి): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పవిత్ర పుట్ట వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగదేవతకు పాలు సమర్పించి, పసుపు, కుంకుమలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని, నాగదేవతను ప్రార్థించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రూపొందించి అమలు చేయాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్



నడి కూడ నవంబర్ 13 (జనం సాక్షి) : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికుడలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రావుల రమేష్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉండాలనే హేతుబద్ధీకరణ జీవో 25ను వెంటనే సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక టీచర్ చొప్పున నియమించాలనికోరారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లు గడిచినప్పటికీ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయకపోవడంతో ఉద్యోగులంతా అసంతృప్తిగా తెప్పించమని 50% ఫిట్మెంటుతో పిఆర్సిని ప్రకటించాలని కోరారు ఉపాధ్యాయుల ఏకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి మండల విద్యాధికారుల జిల్లా ఉపవిద్యాధికారుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకీకృతసర్వీసెస్ సమస్యలను పరిష్కరించాలని కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, మండల బాధ్యులు లకుం భాస్కర్, రవి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించి ఇనుప మెట్లు ఏర్పాటు

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!

అక్రమ నిర్మాణాన్ని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై విమర్శలు



నర్సంపేట నవంబర్ 13 (జనం సాక్షి) నర్సంపేట పట్టణంలోని మెయిన్ రోడ్డును ఆనుకొని ఇనుప మెట్లు ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్డు స్థలాన్ని ఆక్రమించి మెట్లు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు హద్దులను దాటి ఇనుప మెట్లు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారులపై ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్డు హద్దులను నిర్ధారించి, నిబంధనలకు విరుద్ధంగా మెట్లు ఏర్పాటు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తే సమస్యలు పరిష్కారమయ్యేది ఎప్పుడనే పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సంధ్య. వివరణ వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్‌తో మాట్లాడి నోటీసులు ఇస్తామని ఆమె పేర్కొన్నారు.

అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

అటవీ సంపదను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి). అడవులను సంరక్షించడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. అటవీ సంపదను రక్షించేందుకు సంబంధిత శాఖలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి నిర్వహించారు. అడవులు వాతావరణ మార్పులను తగ్గించడంలో, జీవవైవిధ్యం మరియు జల వనరులను సంరక్షించడంలో, భూమి కోతను నివారించడంలో సహాయపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అటవీ భూముల ఆక్రమణ, అక్రమంగా చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాపై రెవెన్యూ, అటవీ, పోలీస్ శాఖలు సంయుక్త చర్యలు తీసుకోవాలని, అటవీ పరిసర గ్రామాల్లో అటవీ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నిబంధనల ప్రకారం ఉల్లంఘనదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వన్యప్రాణులు మరియు వాటి ఆవాసాలను రక్షించడానికి నిరంతర నిఘా ఉంచాలని, అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కూడా ఆయన కోరారు. జిల్లా భౌగోళిక విస్తీర్ణంలో 72% కంటే ఎక్కువగా అడవులు మరియు చెట్ల విస్తీర్ణం ఉందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన్యప్రాణుల వేట, ఉచ్చులు, కలప మరియు ఇసుక అక్రమ రవాణాపై మరింత కఠిన నిఘా ఉంచాలని, అటవీ అగ్నిప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన సంఘాల హక్కులను గౌరవిస్తూనే, గుత్తికోయ ఆవాసాల చుట్టూ కొత్తగా పోడు వ్యవసాయం జరగకుండా నిరోధించాలని, ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు పోలీసులతో కలిసి సంయుక్త గస్తీ నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. అటవీ సంరక్షణకు పూర్తి సహకారం అందించాలని పోలీసు అధికారులందరికీ ఆదేశాలు జారీ చేసినట్లు పోలీస్ సూపరింటెండెంట్ తెలిపారు. మెరుగైన సమన్వయం కోసం సున్నితమైన అంశాలను ముందుగానే సంబంధిత పోలీసు అధికారి దృష్టికి తీసుకురావాలని, సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడానికి సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్, అటవీ, రెవెన్యూ శాఖలు క్రమం తప్పకుండా సంయుక్త అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, పోలీస్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



వాణి హై స్కూల్ విద్యార్థి ప్రతిభ



బచ్చన్నపేట (జనం సాక్షి): ఎలక్ట్రోరల్ లిటరసీ అవేర్నెస్ ప్రోగ్రామ్ ఈ వీ ఎం, వి వి పాట్, ఎలక్షన్ ప్రోసెస్ అనే అంశంపై జనగామ నియోజక వర్గ స్థాయి వ్యాసరచన పోటీలు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ విద్యా వనరుల కేంద్రం జనగామలో గురువారం నిర్వహించారు. ఇందులో జనగామ నియోజక వర్గంలో ఉన్న ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు, ఇందులో బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హై స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని గుంటుపల్లి రితిక ప్రథమ స్థానము సాధించి జిల్లాలో నిర్వహించే పోటీల్లో అర్హత సాధించింది.ఇదే అంశంపై మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, నియోజక వర్గస్థాయి పోటీలకు ఎంపికై ఇక్కడకూడా ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటున్నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రుతికను అభినందించి మెమెంటో పుష్పగుచ్ఛం తో సన్మానించారు. జిల్లా స్థాయి లో నిర్వహించే పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం చెందాలంటే ఇలాంటి పోటీలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు .ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

కొడకండ్ల మండల కేంద్రంలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

నిర్మాణం చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



కొడకండ్ల, నవంబర్ 13(జనం సాక్షి) కొడకండ్ల మండల కేంద్రంలోని శివారులో గల ప్రభుత్వ భూమిలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మించాలని కోడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఈ రోజు ఎమ్మార్వో కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు అందరూ కలిసి కొడకండ్లలో స్కూల్ నిర్మాణం జరగాలని అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. కొందరు స్వార్థ పరుల స్వార్థం కోసం స్కూల్ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటి అన్నింటిని ఎదుర్కొని పాఠశాల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండి షన్నా ,మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయకులు, ఎన్నం శ్రీనివాస్, కోటేశ్వర రావు ,మాసురం రవీందర్, మోడేపల్లి సోమన్న గ్రామ పంచాయతీ పాలక వర్గం పాల్గొన్నారు.

ఇంటింటికి ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్



చెన్నారావుపేట, నవంబర్ 13 (జనం సాక్షి): ఇంటింటికి ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అందె రమ లక్ష్మణ్ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం తొమ్మిది ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇంటింటికి ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే ఒక్కొక్క ఇంకుడు గుంత నిర్మాణానికి రూ. 6 వేల 432 అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, మండల పంచాయతీ అధికారి తండ జగదీష్, ఈసీ సిరిమల్ల కిషోర్ కుమార్, వార్డు సభ్యులు వట్టె తిరుపతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి దెబ్బట కృష్ణంరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోత్ రమేష్, కత్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన యశ్వంత్ రాజ్

పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన యశ్వంత్‌కు అభినందనలు



ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ

గూడూరు, నవంబర్13 (జనంసాక్షి): నియోజకవర్గ స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో కె.యశ్వంత్ రాజ్ ప్రథమ బహుమతిని గెలుపొందడం పాఠశాలకే గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి కె.యశ్వంత్ రాజ్ నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను నిలబెట్టడం గూడూరు మండలానికే గర్వకారణమని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో విద్యార్థి యశ్వంత్ రాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, నియోజకవర్గ స్థాయి , పోటీలలో పాల్గొనేందుకు విద్యార్థిని ఎంతగానో ప్రోత్సహించి, సరైన మార్గదర్శకత్వం వహించిన ఆంగ్ల ఉపాధ్యాయులు గుర్రాల వెంకటేశ్వర్లు కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ స్థాయి పోటీలలో విజేతగా నిలిచి పాఠశాలకే గర్వకారణంగా నిలిచిన యశ్వంత్ రాజ్‌ను ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ ,గైడ్ టీచర్ జి.వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, ఘనంగా అభినందించారు . భవిష్యత్తులో యశ్వంత్ రాజ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సమగ్ర సేవలు అందించాలి

నాబార్డ్ డీడీఎం సాయిరాం



గంగారం, నవంబర్ 13 (జనం సాక్షి) రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్ పి ఓ) ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించాలని నాబార్డ్ మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి అధికారి (డిడిఎం) సాయిరాం పిలుపునిచ్చారు. గంగారం రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం డైరెక్టర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గంగారం మండలంలో ఎఫ్ పి ఓ సొసైటీ ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమన్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు ఈ సంఘం ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కేవలం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడంతోనే సరిపెట్టకుండా, రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి అందించే దిశగా కృషి చేయాలని డైరెక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో సాయి స్వచ్ఛంద సంస్థ సీఈఓ వెంకన్న, గంగారం రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బూర్కా యాదగిరి, డైరెక్టర్లు పుల్సం లింగస్వామి, ప్రభాకర్, పెనుక లక్ష్మీనర్సు, జెజ్జరి వసంత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో సందడి చేసిన ఫోటోగ్రఫీ యూనియన్ ప్రతినిధులు



దేవరుప్పుల, నవంబర్ 13 (జనం సాక్షి): వివాహ వేడుక వేదికగా ఫోటోగ్రఫీ యూనియన్ ప్రతినిధులు నూతన వధూవరులకు ఆత్మీయ ఆశీస్సులు అందించారు. దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు అమృతం ఆంజనేయులు కుమారుడు అనిల్, మండల కార్యవర్గ సభ్యుడు సోమేష్ కుమార్తె సౌమ్యల వివాహానికి ఫోటోగ్రఫీ యూనియన్ ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. .ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ యూనియన్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజుయూనియన్ గౌరవ అధ్యక్షుడు నల్ల లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి బండారి యాదగిరి, కుటుంబ భరోసా కన్వీనర్ వీరు నాయక్, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్, నోముల సతీష్, నల్ల నర్సింహులు, నల్ల సుధాకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

సీతానగరం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్



గూడూరు,నవంబర్13(జనంసాక్షి): చిన్నతనం నుండి విద్యార్థులు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలం సీతానగరం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఆటలు ,పాటలు, వినోదల కార్యక్రమాలతో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి సమాజానికి మార్గదర్శకులు ,దేశ భవిష్యత్తుకు వారధులు అని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారని అడిగినప్పుడు పోలీస్, టీచర్, పైలట్, ఆర్మీ వంటి ఉన్నత లక్ష్యాలను వెల్లడించడం ఎంతో గొప్ప విషయమన్నారు.ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, క్రమశిక్షణతో చదువుతూ దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయురాలు చర్ప దేవి,ఆయా వీరమ్మ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో 769 మంది

నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



నర్సంపేట నవంబర్ 13 (జనం సాక్షి) తెలంగాణ.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 769 మంది నూతన పెన్షన్ లబ్ధిదారులకు శనివారం 11:00 గంటలకు పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో పెన్షన్ మంజూరు పత్రాలను శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల లబ్ధిదారులకు అందించబడునని మున్సిపాలిటీ చైర్మన్ పెండెం రామనాథం శ్రీలక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు పేర్కొన్నారు.

హనుమకొండలో ప్రజా కవి డాక్టర్ కాళోజి నారాయణరావు 24వ వర్ధంతి

ప్రజాకవి కాళోజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి) : ప్రజా కవి పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కాళోజీ నారాయణ రావు 24 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నక్కలగుట్ట చౌరస్తాలో ఉన్న కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా జనానిది అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేశారని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పిండి కుమారస్వామి, సలహాదారు పెద్ది ఆంజనేయులు, హనుమకొండ మండల యూనిట్ అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి నాగపురి సమ్మయ్య , గట్టు ఉప్పలయ్య, సదానంద చారి , జగదీశ్ చందర్ రెడ్డి ,తాటికొండ సుదాకర్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరై

నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల, నవంబర్ 13 (జనం సాక్షి): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమన్న కుమార్తె సౌమ్య– అనిల్ వివాహ వేడుకలు దేవరుప్పులలోని భార్గవి గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఏల సుందర్ మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ సుడిగాలి హనుమంతు కుమార్ కారు పోతుల బిక్షపతి తోటకూరి కిష్టయ్య జోగు సోమనర్సయ్య నవీన్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మలలో జన సురక్ష శిబిరం..

బీమా, పింఛన్ పథకాలపై అవగాహన



దేవరుప్పుల, నవంబర్ 13 (జనం సాక్షి) దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు, విడిఎస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జన సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ రిజర్వు బ్యాంకు ఉప మహా ప్రబంధకులు దేవ్ ప్రియ, సహాయ మహా ప్రబంధకులు రాములు, భారతీయ స్టేట్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ సుబ్బారావు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ఉదయ్, జిల్లా అగ్రగామి బ్యాంకు మేనేజర్ ప్రతిభ, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ హాజరయ్యారు. అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంకు సింగరాజుపల్లి శాఖ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, యూనియన్ బ్యాంకు దేవరుప్పుల శాఖ మేనేజర్, జిల్లా సహకార బ్యాంకు మేనేజర్, విడిఎస్ సమూహ సమన్వయకర్త సంతోష్, ఆర్థిక అక్షరాస్యత కేంద్ర సలహాదారులు రవివర్మ, స్వాతి, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ ప్రాజెక్టు మేనేజర్, సమన్వయకర్తలు, గ్రామ సంస్థ సహాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పింఛన్ యోజన పథకాల ప్రయోజనాలను వివరించారు. జీవిత బీమా, ప్రమాద బీమా రక్షణతో పాటు వృద్ధాప్యంలో పింఛన్ భరోసా పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలలో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓగా కళ్యాణి నియామకం



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల జాతీయ సేవా పథకం మూడవ విభాగం కార్యక్రమ అధికారిగా కళాశాల సామాజిక శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ ఆర్. కళ్యాణి నియమితులయ్యారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సంచాలకులు ఆచార్య ఈసం నారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి నియామక ఉత్తర్వులను డాక్టర్ కళ్యాణికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేస్తూ గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, సామాజిక చైతన్యం వంటి అంశాలపై విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులను సామాజిక సేవా దృక్పథం కలిగిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహ్మాన్, డాక్టర్ చందర్, శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు ఉన్న ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి జాబ్ కార్డు

దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో నూతన జాబ్ కార్డుల మంజూరు

ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో 19 లక్షల పనిదినాల కల్పనకు ప్రణాళిక

నిరుపయోగంగా ఉన్న జాబ్ కార్డులను పునరుద్ధరించాలి: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి) ములుగు జిల్లాలోని అన్ని మండలాల్లో రేషన్ కార్డు ఉండి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావుతో కలిసి నూతన జాబ్ కార్డుల మంజూరు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో పేద కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వీబీ–గ్రామ్ జీ పథకం ద్వారా 19 లక్షల పనిదినాలను కల్పించేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జిల్లాలోని ఏ గ్రామంలోనైనా రేషన్ కార్డు ఉండి, జాబ్ కార్డు లేని అర్హ కుటుంబాలు గ్రామ పంచాయతీ కార్యదర్శిని లేదా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 5 ఎకరాలలోపు భూమి ఉన్న అర్హత కలిగిన కుటుంబాలన్నీ జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమర్పించిన రెండు రోజుల్లో నూతన జాబ్ కార్డు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పెద్ద కుటుంబాల్లో ఒకే జాబ్ కార్డు కలిగి ఉన్నవారు, 18 సంవత్సరాలు నిండిన వారు, వివాహమైన వారు అర్హత మేరకు జాబ్ కార్డు విభజన ద్వారా వేర్వేరు జాబ్ కార్డులు పొందవచ్చని తెలిపారు. గ్రామాల్లో ప్రస్తుతం వినియోగంలో లేని జాబ్ కార్డులను తిరిగి క్రియాశీలం చేసి, ఆయా కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సత్వరమే నూతన జాబ్ కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్, ఏపీడీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

న్యాయ విద్యాతోనే ఆదివాసీ చట్టాలు అమలు

గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

జిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర



నూగూర్ వెంకటాపురం నవంబర్ 13(జనం సాక్షి):- వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం సమావేశంలో తాటి రాజేష్ అధ్యక్షతన,గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ.5వ షెడ్యూల్ భూభాగంలో న్యాయ విద్యతోనే ఆదివాసి చట్టాలు అమలు అవుతాయని భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు కు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్రం అనంతరం ఆదివాసీలు చట్టాలు కోర్టులు తెలియక పోవడం కారణంగా చరిత్రత్మక మైన అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.శతాబ్దాలు గా ఆదివాసులు సొంత భూమిపై అడవి పై నీటి హక్కులు అడుగుతూ పోరాటాలు చేస్తున్నారని,పోరాటాల ఫలితంగా కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయమని అడిగే అవగాహన లేక గూడెలకే పరిమితం అవుతున్నారని ఆయన అన్నారు.తమ భూములు వలస గిరిజనేతరులు కబ్జా చేస్తే న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే జ్ఞానం లేక,అరకొర విద్య ఉన్నప్పటికీ హక్కులు చట్టాలను అమలు చేయమని పాలకులను అడగలేని దుస్థితిలో ఆదివాసీ ప్రజానీకం ఉందని అన్నారు.కోనేరు రంగారావు కమిషన్ రిపోర్ట్ ప్రకారం 8 లక్షల ఎకరాల ఆదివాసీల భూమి అన్యక్రాంతం అయిందనిఅన్నారు.ఆ భూములను వెనక్కి తెచ్చుకునే అవగాహన తెలివి లేక,ఎన్నో ఎకరాల భూములను గిరిజనేతరుల పరం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఆదివాసులకు రక్షణగా ఎన్నో చట్టాలు కల్పించినప్పటికీ,వాటిని అమలు చేసే పరిస్థితి లేదని అవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి ఉపప్రణాళిక పేరుతో వేల కోట్ల రూపాయలు ఆదివాసీల అభివృద్ధి కోసం కేటాయించినప్పటికీ అవి ఏజెన్సీ గ్రామాలకు చేరడం లేదని అయన అన్నారు.ఆ నిధులు ఏ తప్పుడు మార్గంలో వెళ్తున్నాయో ప్రశ్నించే పరిస్థితి అవగాహన లేదన్నారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే వాళ్లకు ప్రశ్నించే తత్వం రావాలని ,భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. న్యాయ కళాశాల ఏర్పాటు కోసం,ఆదివాసి యువత ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు .ఈ సమావేశంలో తాటి లక్ష్మయ్య, భీమయ్య, మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నాగదేవతకు ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

నాగులపంచమి సందర్భంగా పరశురాంపల్లిలో పూజలు

నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (జనంసాక్షి): నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం గణపురం మండలం పరశురాంపల్లి గ్రామంలో నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే నాగదేవతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో నాగపంచమికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రకృతిని, పర్యావరణాన్ని, సకల జీవరాశులను గౌరవించాలనే గొప్ప సందేశాన్ని ఈ పర్వదినం అందిస్తుందని పేర్కొన్నారు. నాగదేవతను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నాగులపంచమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు కలిగి సిరిసంపదలతో అభివృద్ధి చెందాలని నాగదేవతను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మండల పార్టీ అధ్యక్షుడు, గణపురం పీఏసీఎస్ చైర్మన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలి

మిర్చి, ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి

లబ్ధిదారుల ఆదాయ పెంపు, ఆర్థిక అక్షరాస్యత, పాడుపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవంబర్ 19న మహిళలకు చీరల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్





ములుగు ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి). నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమం అమలుపై ములుగు జిల్లా అధికారులతో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఎనిమిది మండలాల పరిధిలో టీజీఐఎఎల్పీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేషన్ అప్రోచ్ విధానం ద్వారా గ్రామాల్లో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఆహార కిట్లు, అవసరమైన శిక్షణ అందించడంతో పాటు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్నినో ప్రభావంతో తలెత్తే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీబీ--జీ రామ్ జీ పథకం కింద అర్హులైన కుటుంబాలన్నింటికీ జాబ్‌కార్డులు అందించి, అవసరమైన పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీజీఐఎఎల్పీ కార్యక్రమంలో భాగంగా పనిచేస్తున్న కోచ్‌లకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. లబ్ధిదారులకు కల్పించిన జీవనోపాధుల నిర్వహణ, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వారి ఆదాయ వివరాలను నమోదు చేస్తూ, ఆర్థిక పరిస్థితిలో వస్తున్న మార్పులను పరిశీలించాలన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ అందించి, పొదుపు అలవాట్లను పెంపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,500 వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ములుగు జిల్లాలో మిర్చి, ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, సంబంధిత నిపుణుల సహకారంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే ప్రదేశాల్లో ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఎంపిక కాని వారు తమ వినతులను సమర్పించేందుకు అవకాశం కల్పించాలని, ఆయా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎంపిక కాని వారు ఎంపీడీవో వద్ద పునఃపరిశీలనకు దరఖాస్తు చేసుకోవచ్చని, అక్కడ పరిష్కారం లభించని పక్షంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లేదా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ కార్యక్రమ ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలన్నారు. నవంబర్ 19న స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు అర్హులైన మహిళలందరికీ చీరల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డుల వివరాల ఆధారంగా పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సమయం తక్కువగా ఉన్నందున ముందస్తుగానే చీరలను మండలాలకు, అక్కడి నుంచి మారుమూల గ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో అందుబాటులోకి వచ్చిన చీరలు వర్షానికి తడవకుండా, ఎలాంటి నష్టం జరగకుండా సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, టీజీఐఎఎల్పీ కార్యక్రమం అమలవుతున్న రెండు మండలాలకే పరిమితం కాకుండా జిల్లాలోని మొత్తం పది మండలాల్లో జాబ్‌కార్డు మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు అందించడంతో పాటు వివాహాల అనంతరం ఏర్పడిన కొత్త కుటుంబాలు, ఉపాధి పనుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. రానున్న పది రోజుల్లో జాబ్‌కార్డుల వివరాల నవీకరణతో పాటు కొత్త జాబ్‌కార్డుల మంజూరు ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం వీబీ--జీ రామ్ జీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీలో సగటున 41 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. గురువారం జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. బావులు, నీటి నిల్వ కుంటలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తున్నామని, రానున్న ఒకటి నుంచి రెండు నెలల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త జాబ్‌కార్డుల మంజూరుతో ఉపాధి పనుల్లో పాల్గొనే వారి సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. రేషన్‌కార్డుల వివరాల నవీకరణ, ఆరోగ్య ఉపకేంద్రాల ప్రణాళికకు సంబంధించిన సమస్యలను ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. సోమవారం కోచ్‌లతో సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుంటామని, అనంతరం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో చర్చించి పరిష్కార చర్యలు చేపడతామని వివరించారు. జిల్లాలో ఇప్పపువ్వుతో పాటు ఇతర ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు, మార్కెటింగ్ అవకాశాలు, వినియోగదారుల డిమాండ్ తదితర అంశాలపై అధ్యయనం చేసి, కార్యాచరణ రూపొందిస్తామని కమిషనర్‌కు వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా లబ్ధిదారుల ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. కంప్యూటర్ పరిజ్ఞానం పొందేందుకు ఆసక్తి చూపుతున్న లబ్ధిదారులను గుర్తించి, ఫొటోకాపీ సేవలకే పరిమితం కాకుండా ప్రింటింగ్ రంగంలోనూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. టీజీఐఎఎల్పీ కార్యక్రమం కింద నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న ఆహార కిట్లపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 20కి పైగా రకాల ఆహార పదార్థాలతో కూడిన కిట్లు కుటుంబాలకు సమతుల్య పౌష్టికాహారం అందించేందుకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మేడారం ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. మేడారం జాతర, సమ్మక్క--సారలమ్మలకు సంబంధించిన స్మారక వస్తువుల తయారీలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఫ్రిజ్ మాగ్నెట్లు, వెదురు హస్తకళా వస్తువులు, దేవతల చిత్రాలతో కూడిన టీషర్టులు, టోపీలు, కీచైన్లు, కాఫీ మగ్గులు తదితర వస్తువులను స్థానిక మహిళలతో తయారు చేయిస్తున్నట్లు వివరించారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. యువజన శిక్షణ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శిక్షణ కేంద్రానికి వచ్చి శిక్షణ పొందలేని మహిళల కోసం ఇతర మండలాలు, గ్రామాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో చర్చిస్తామని, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని వివరించారు. జిల్లాలో పసుపు ప్రాసెసింగ్‌కు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారని, అన్ని అవకాశాలను పరిశీలించి జీవనోపాధి కల్పనకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలు నిరుపేదలకు వరం

చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్

అనారోగ్యంతో చనిపోయిన షేక్ మౌలబి కుటుంబాలకు ఆర్థిక సహాయం



ఆత్మకూర్ నవంబర్ 13 జనం సాక్షి) హౌజు బుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం సభ్యులుగా కొనసాగుతూ అనారోగ్యంతో అకాల మృతి చెంది. కుటుంబ యజమానులను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలోఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడు తూ నిలువ నీడలేని పేదలు రెక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితుల్లో సరైన ఆహారం తినక అనారోగ్యం పాలై ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారి కుటుంబాలు దిక్కులేని పరిస్థితుల్లో ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పొదుపు సంఘాలు ఎర్పాటుచేసి ఆర్థికంగా బలోపేతం చేయుటకు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొనుట కొరకు ఉపయోగపడే విధంగా ఆలోచన చేసి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన షేక్ మౌలాబి ఇద్దరు సంఘ సభ్యుల నామినీలు షేక్ యాకూబ్, హసీనాబీ గార్లకు ఒక్కొక్కరికి 20000/ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ కరీం, సంఘ పాలకవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, షేక్ సైదోలి, బోడిగే రాంబాబు, నీలం కుమార్, పెండల బిక్షపతి, శ్రీపతి శోభ, మహమ్మద్ మదీహ, సయ్యద్ అమీనాభి, మహమ్మద్ సమీనా, బొల్లపెల్లి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై కుమారస్వామిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు: నవంబర్ 13 జనం సాక్షి)ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి ని ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడాలని, ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు, పోలీస్ వ్యవస్థకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్ కార్ట్ బండ్లు ఓపెన్ చేసిన ఎర్రబెల్లి వీనీత్ రావు



పర్వతగిరి నవంబర్ 13: (జనం సాక్షి) పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి వినీత్ రావు చేతుల మీదుగా నాగపూరి రాజా గౌడ్, కొయ్యల రవికుమార్, చిర్ర గణేష్, రంగు ఐలేశ్వర్, నీరటి అనిల్, తురకల సోమారం గ్రామంలో పర్వీన్, రావూర్ గ్రామంలో లలిత, బూరుగుమల్ల గ్రామంలో చింతల శ్రీనివాస్‌లకు ఎగ్ కార్ట్ బండ్లు ప్రారంభించడం జరిగింది వినీత్ రావు మాట్లాడుతూ చిరు వ్యాపారులందరూ ఆర్థికంగా బలోపేతం కావాలని వారికి అండగా ఉంటామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ వార్డు సభ్యులు తుంగరాజు, ఇస్లావత్ హరీష్ ,బోట్ల వెంకన్న, కొప్పు రాజు, చిన్నపెల్లి విజయ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు మండల నాయకులు రంగు కుమార్ (ఫర్టిలైజర్) అంబటి కుమార్, బందారపు రంజిత్, దుండి హరీష్, జంగ వీరమల్లు మాడుగుల అఖిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఆర్ కంపెనీలో సినిమా సందడి

ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



మల్హర్, నవంబర్ 13(జనంసాక్షి) మండల కేంద్రమైన తాడి చెర్ల గ్రామంలో ఉపరితల బొగ్గు గనులు పనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ కంపెనీలో సినిమా సందడి నెలకొంది. ఏఎంఆర్ అధినేత అల్తురు మహేష్ కుమార్ రెడ్డి చిన్న కుమారుడు అయినటువంటి అల్తురు సాయి అనీష్ రెడ్డి మొదటిసారిగా ఇట్లు అర్జున్ రెడ్డి నటించిన చిత్రం ఈరోజు ప్రపంచవ్యాప్తంగా విడుదల కావడం జరిగింది. దీనిని పురస్కరించుకొని తాడి చర్ల కోల్ బ్లాక్ వన్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని సినిమా థియేటర్ వద్ద భారీ ఫోటో కటౌట్ పెట్టి బాణా సంచాలతో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, అడ్మిన్ జనరల్ మేనేజర్ వెంకట్, సర్వే డీజీఎం చేశావతారం, జిఎం మెకానికల్ విశ్వ ప్రసాద్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, ఫిట్ ఇంజనీర్ కిషన్, సర్వే డీజిఎం సర్వోత్తమ్,అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగస్తులు మాట్లాడు పాల్గొన్నారు.

ముత్తూట్ మనీ గోల్డ్ బ్యాంక్‌ను ప్రారంభించిన ఏఎస్పీ



ఏటూరునాగారం, నవంబర్ 13 (జనంసాక్షి) మండల కేంద్రంలో ముత్తూట్ మనీ గోల్డ్ బ్యాంక్‌ని ఏటూరు నాగారం ఏఎస్పీ ప్రారంభించారు. ఏటూరునాగారం పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ లక్ష్మీకాంత్, అడ్మిన్ మేనేజర్ హరిప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ సాయిరాం, క్లస్టర్ మేనేజర్ శ్రీకాంత్, బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, మరియు రాకేష్, కృష్ణ అమరేందర్ స్వేచ్ఛ, అజ్మత్ ఖాన్, ముజీబ్ ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



టేకుమట్ల నవంబర్ 13 జనంసాక్షి టేకుమట్ల మండలం వెల్లంపల్లి గ్రామ వాస్తవ్యులు కుమ్మరి రాధ – శ్రీనివాస్ కుమార్తె చి॥ల॥సౌ అలేఖ్య వెడ్స్ చి॥రాకేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూ వరులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అదే విదంగా ఎంపేడు గ్రామ వాస్తవ్యులు సట్ల కొమురయ్య –లత కుమారుడు చి॥రజనీకాంత్ గౌడ్ వెడ్స్ చి॥ల॥సౌ అఖిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి ,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ముఖ్య నాయకులు ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, బిళ్ళకంటి ఉమేందర్ రావు, మారం లింగా రెడ్డి, టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిల్లర దోపిడి లైన్స్‌లు లేకుండా పత్తి వ్యాపారం

పత్తికొను గోలు విషయంలో విరుద్ధంగా వివరిస్తున్న రవీందర్



ఎల్క్ తుర్తి **వంబర్ 13** జనం సాక్షి మండల కేంద్రములో గత10 ఏండ్ల నుండి రవీందర్ అనే చిల్లర పత్తి వ్యాపారి రైతుల వద్దకు నేరుగా వెళ్లి పత్తి కొంటాం అని మంతనాలు జరిపి తీర షాపు వద్ద కు రైతు రాగానే. కాంటలో మోసం ధరలో మోసం చేస్తున్నారని రైతులు తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కూత పెట్టులో ఉన్న ఎఎంసీ కార్యదర్శి. అశోక్ చైర్మెన్ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై చర్చ అంశంగా మారింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ రైతులకు కొనుగోలులో రేటు తక్కువ చెపుతూ తుకములో వ్యత్యాసాలు చూపుతూ నల్ల బంగారాన్ని చిల్లర దోపిడి చేస్తూ చుక్కలు చూపుతున్నారు అంబేద్కర్ స్టచ్ దగ్గర ఉన్న బ్రోకర్ పత్తి వ్యాపారి కొన్ని ఏండ్ల నుండి రైతులకు చుక్కలు చూపుతూ సరైన ధర పెట్టక తూకంలో నష్టం వాటిల్లే విధంగా చూస్తున్నారని వ్యవసాయ మార్కెట్ పర్యవేక్షణ చేసి ధోశీగ పత్తి దుకాణాలపై పైన్ వెయ్యాలని రైతులు మీడియాతో అన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా : ఎమ్మెల్యే నాయిని

అభివృద్ధి అంటే జీవోలు, పత్రికా ప్రకటనలకే పరిమితం కాదు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు చేసి చూపిస్తున్నాం

రూ.2.33 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి) :వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ ప్రశాంత్ నగర్, 63వ డివిజన్ తిలక్ నగర్, 8 వ డివిజన్ మార్కస్ స్కూల్ ఆవరణలో సుమారు రూ.2.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి అంటే కేవలం జీవోలు తీసుకురావడం, పత్రికా ప్రకటనలు ఇవ్వడం, ప్రెస్‌మీట్లు నిర్వహించడం మాత్రమే కాదని, ప్రజల సాక్షిగా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి, వాటిని పూర్తి చేసి చూపించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈరోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతా నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.వరంగల్ నగరానికి రాబోయే 30 నుంచి 40 ఏళ్ల వరకు తాగునీరు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. నగర భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని సుమారు రూ.550 కోట్లతో 4 నుంచి 8 ఇంచుల పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించే ప్రణాళిక ఉందని, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సామర్థ్యాన్ని కూడా పెంచి రాబోయే మూడు, నాలుగు దశాబ్దాల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారివెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయా డివిజన్‌ల ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

బీసీ భవనానికి స్థలం కేటాయించాలి

తాహసిల్దార్‌కు వినతి పత్రం చేసిన కాంగ్రెస్ నాయకులు రూ.కోటి వ్యయంతో బీసీ భవనం మంజూరు హర్షనీయం



మంగపేట, నవంబర్ 13(జనంసాక్షి) మండల కేంద్రంలో బీసీ భవనం కొరకు కోటి రూపాయల నిధులు మంజూరు కావడం హర్షనీయమని బిసి సెల్ మండలశాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ అన్నారు. అనంతరం బీసీ భవనానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని మండల రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ తోట రవీందర్‌కు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. మండలంలో బీసీల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని మంత్రి సీతక్క కృషితో ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే మండలంలోని బీసీ వర్గాల ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కావున అధికారులు స్పందించి భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని త్వరితగతిన కేటాయించి, పనులు ప్రారంభమయ్యేలా సహకరించాలని కోరారు. మంగపేట మండలాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్న మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాయం అనిత, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంపెల్లి వీరస్వామి, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ యర్రంగారి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి చందర్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దామెర సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తుడి భగవాన్ రెడ్డి, కోశాధికారి చాద మల్లయ్య, ప్రచార కార్యదర్శి పల్లె శోభన్ బాబు, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ పరిధిలో పాల్గొన్నారు.

రొయ్యూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం:అభివృద్ధి ప్రదాతగా మంత్రి సీతక్క

రూ. కోటి నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం , గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ

గ్రామాల అభ్యున్నతికి నిరంతర కృషి



ఏటూరునాగారం, నవంబర్ 13(జనంసాక్షి). మండలంలోని రొయ్యూర్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పిఆర్) నిధుల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ కావేరి అర్జున్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని అంతర్గత రహదారులు సీసీ రోడ్లుగా అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్కకు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి



టేకుమట్ల నవంబర్ 13 జనంసాక్షి టేకుమట్ల మండలంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి టేకుమట్ల మండలంలోని ఎంపేడులి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి చిట్యాల మండలం మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య కుమారుని వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరంగర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం తండ్రి దాసారపు లింగయ్య ఇటీవల మృతి చెందగా. ఈరోజు వారి దశదినకర్మకు హాజరై తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మృతుని చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటగట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు కొయ్యల చిరంజీవి బిక్కినేని సంపత్ రావు బండ రగోత్తం రెడ్డి సర్పంచులు కూర వెంకట్రాజిరెడ్డి పెరుమాండ్ల చంద్రకళ మొగిలి వ్యాసనవేని శ్రీలేఖ సతీష్ రావు ఈసంపెల్లి హారిక ఉపసర్పంచ్ నల్లబెల్లి మొందయ్య ప్రవీణ్ రావు కూర అజయ్ సింహారెడ్డి ఇసంపెల్లి పోషాలు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ముగిసిన సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

ప్రథమ స్థానంలో శ్రీరాంపూర్ జట్టు

మణుగూరు--ఇల్లందు జట్టుకు ద్వితీయ స్థానం



రామకృష్ణాపూర్, నవంబర్ 13(జనంసాక్షి): మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విజేత శ్రీరాంపూర్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన మణుగూరు--ఇల్లందు సంయుక్త జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో చూపిన ఉత్సాహాన్ని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిలోనూ ప్రదర్శించాలని, ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజేతలు కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ రాణించి సింగరేణి కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏఐటీయూసీ నాయకుడు ఇప్పకాయల లింగయ్య, క్రీడా సూపర్‌వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తాండూర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాండూర్, నవంబర్ 13(జనం సాక్షి) తాండూర్ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ మరమ్మతుల దృష్ట్యా సబ్‌స్టేషన్ పరిధిలోని బోయపల్లి, చౌటపల్లి, తాండూరు, ఐబీ, రాజీవ్ నగర్, కొత్తపల్లి, రేపల్లెవాడ, మాదారం, మాదారం 3 ఇంక్లైన్, కాసిపేట, చంద్రపల్లి, ద్వారకాపూర్, అబ్బాపూర్, బెజ్జాల మరియు సర్సాపూర్ గ్రామాలలో పైన పేర్కొన్న సమయంలో కరెంటు ఉండదని ఆయన స్పష్టం చేశారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

గ్రామసభలోనే జరగాలి



నల్లబెల్లి, నవంబర్ 13 (జనంసాక్షి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలోనే జరగాలని, సర్పంచ్‌ల అనుమతి, భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఎంపీడీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ హైకోర్టు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభలోనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని పేర్కొన్నారు. సర్పంచుల అనుమతి లేకుండా, గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సరికాదని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, ఇతర ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీవోను కోరారు. సర్పంచుల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాతే జాబితాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చిక రవీందర్ గౌడ్, మంద సుజాత రాజి రెడ్డి పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలి

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్



దుగ్గొండి, నవంబర్ 13 (జనంసాక్షి): భూగర్భ జలాల పరిరక్షణకు నీటి వనరుల సద్వినియోగానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని దుగ్గండి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వేముల ఇంద్ర దేవ్ అన్నారు శుక్రవారం దుగ్గొండి మండలంలోని మైసంపల్లి గ్రామంలొ ఇంకుడు గుంతలు కార్యక్రమం మైసంపల్లి గ్రామ సర్పంచ్ వేముల ఇంద్రదేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలినినో ప్రభావం వలన భూగర్భం జలాలు అడగంటుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి ఇంకుడు గుంతలు ప్రతీ కుటుంబం వినియోగించుకోవాలని దుగ్గొండి మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు మైసంపల్లి గ్రామ సర్పంచ్ వేముల ఇంద్రదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లొ గ్రామ కార్యదర్శి శ్రీలత, ఉప సర్పంచ్ ఆనందం వార్డ్ మెంబర్లు ఈద సురేందర్ గంగారపు రజిత, ఇటుకాల రమేష్, ఇటుకాల రవి, బోయిని రజిత, కోడి విజయలత, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

బాలుర పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం



మహాదేవపూర్, నవంబర్ 13 (జనంసాక్షి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తరగతులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు బోధనలో ఎదురయ్యే సవాళ్లను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బాధ్యతలు ఎంతో కష్టతరమైనవని, ప్రతిరోజూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విద్యాబోధన చేస్తున్నారని తమ అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థిని సల్పాల సంకీర్తన ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్ఎం అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం కలిగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, షాజహా, సమ్మయ్య, అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భాధిత కుటుంబానికి

ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి నవంబర్ 13 జనం సాక్షి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన చౌటుపల్లి ప్యాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి. పర్వతగిరి మండలం ముంజాలకుంట తండా గ్రామానికి చెందిన జాటోత్ ధాంజ మృతి చెందిన విషయం తెలుసుకుని వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు,పర్వతగిరి ప్యాక్స్ చైర్మన్ శ్రీ పిన్నింటి అనిల్ రావు సూచనలతో చౌటుపల్లి ప్యాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముంజాలకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రాజు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాడి రాజేశ్వరరావు, ఇస్లావత్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు లాక్య, కుటుంబ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

నేటి నుంచి 20 వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు కోరారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, సాహితీవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన సంపదకు నిలయాలని, పుస్తక పఠనం మనిషి ఆలోచనా విధానాన్ని, జ్ఞానాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలు, విజ్ఞాన వనరులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కార్యదర్శి డి. రాజేంద్ర ప్రసాద్ ప్రజలకు ఆహ్వానం పలికారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షాను ఘనంగా సన్మానించిన రిమ్స్ వైద్య బృందం



మావల నవంబర్ 14(జనం సాక్షి): ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో వైద్య విద్య, వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగా రిమ్స్‌కు అదనంగా 18 పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య సీట్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్‌తో పాటు వైద్యుల బృందం శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. పీజీ సీట్ల మంజూరుకు విశేష కృషి చేసిన కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అదనపు పీజీ సీట్లతో రిమ్స్‌లో వైద్య విద్యావకాశాలు మెరుగుపడటంతో పాటు, భవిష్యత్తులో నిపుణులైన వైద్యుల తయారీకి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడనుంది.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



సారంగాపూర్, నవంబర్ 13 (జనం సాక్షి) ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణ ప్రాంతల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదిక లో ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలో ప్రజలు ఎందుర్కొం టున్న విద్యుత్, ఉపాధి హామీ, హరితహారంలో నాటిన మొక్క ల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొద లగు అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌ల ఎదుట వారివెంట తెచ్చుకున్న సమాచారన్ని చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు వచ్చేలా చూడాలని తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సర్పంచు కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కొంతమంది అధికారులు కొన్నిశాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో పాటు 32 గ్రామపంచాయతీల సర్పంచులు అందులో కొందరి హాజరు కావడం ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి వచ్చామా, వెళ్లామా అన్నట్లుగా ప్రతీసారి నిర్వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ లింగయ్య, డిప్యూటీ తాసిల్దార్ రామచందర్, ఎంపీ ఓ అజీజ్ ఖాన్, ఎం ఈ ఓ మహేందర్, వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది చేరికలతో సీఐటీయూ బలోపేతం

రీ మెడికల్‌కు ఏడాది నిబంధన రద్దు చేయాలి: సీఐటీయూ



రామకృష్ణాపూర్, నవంబర్ 13(జనంసాక్షి): మందమర్రి ఏరియాలో పలువురు సెక్యూరిటీ సిబ్బంది సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)లో చేరారు. బ్రాంచ్ ఉపాధ్యక్షులు దెబ్బటి శ్రీనివాస్, లింగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో అల్లి రాజేందర్ నాయకత్వంలో చింతం భూమయ్య, మహమ్మద్ అజీజ్ తదితరులు యూనియన్‌లో చేరగా జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు. 12 ఏళ్లుగా నియామకాలు చేపట్టకపోవడంతో సెక్యూరిటీ విభాగం బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ క్యాడర్ స్కీంలో మార్పులు తీసుకురావాలని, అనారోగ్య సమస్యలున్న కార్మికులకు రీ మెడికల్ నిర్వహణలో ఏడాది నిబంధనను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఇళ్ల కలను నెరవేర్చే విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. 12వ వేతన ఒప్పందం కోసం కమిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామగిరి రామస్వామి, బుద్దె సురేష్, నాగవెల్లి శ్రీధర్, మహేందర్, జుట్టు అజయ్, భేతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

అడెల్లి ఆలయంలో వేలంపాట ద్వారా 7.81 లక్షల ఆదాయం



సారంగాపూర్, నవంబర్ 12 (జనం సాక్షి) శ్రీ మహా అడెల్లి పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ. 7,81,000 ఆదాయం సమకూరింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే రూ. 1,20,000 అధికం. దేవాలయంలో బొమ్మలు, కంకణాలు, సీడీలు, ఫోటోలు అమ్మే హక్కు (13.11.2026 నుండి 12.11.2027 వరకు), టెంట్లు, వంటపాత్రలు అద్దెకు ఇచ్చే హక్కు కోసం ఈ వేలం పాటను గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు.ఈ బహిరంగ వేలం పాటను ఎస్. రమణరావ్, కార్యనిర్వాహణాధికారి, శ్రీ దత్త మందిర్, ఎల్వత్ గ్రామం, తానూర్ మండలం, నిర్మల్ జిల్లా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్లు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు, అడెల్లి సర్పంచ్ దండు సాయన్న, ఆలయ సిబ్బంది, అడెల్లి, సారంగాపూర్ గ్రామస్తులు, భక్తులు, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి: ఎంపీడీఓ రత్నాకర్ రావు



సోనాల మండలం, నవంబర్ 13(జనంసాక్షి): భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సోనాల మండల ఎంపీడీఓ రత్నాకర్ రావు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాకెర గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యనగర్ గ్రామంలో ఎంపీడీఓ రత్నాకర్ రావు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో పడే వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుందని తెలిపారు. ఇంకుడు గుంతల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకుతుంది. భూగర్భ జలమట్టం పెరిగి బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుంది. వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు భూమిలో తేమ శాతం పెరిగి మొక్కలు, చెట్ల పెరుగుదలకు ఉపయోగపడుతుంది. వర్షాకాలంలో ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం, నీటి ప్రవాహం వల్ల కలిగే ఇబ్బందులు తగ్గుతాయి. భూమిలో సహజంగా నీటి నిల్వలు పెరగడానికి తోడ్పడుతుంది. భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ప్రతి ఇంటి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా గ్రామ స్థాయిలో నీటి సంరక్షణ సాధ్యమవుతుంది తెలియజేశారు. అంతేకాకుండా, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకునే వారికి ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన ఆర్థిక సహాయం కూడా అందిస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేటి నీటి పొదుపే రేపటి నీటి భద్రతకు పునాది అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యామ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మిథున్ చక్రవర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ దన్ రాజ్, సీనియర్ మేట్ మనాల శేఖర్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాండూర్‌లో రైతు సంఘం జెండా ఆవిష్కరణ

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం



తాండూర్, నవంబర్ 13(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ పిలుపు మేరకు తాండూరు మండల ఐబీ కేంద్రంలోని హమాలీ కార్యాలయం వద్ద రైతు సంఘం జెండాను ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం తాండూరు మండల అధ్యక్షులు వేల్పుల శంకర్ ఈ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ, అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు ఈ నెల 15 నుండి 18 వరకు నల్లగొండలో జరగనున్నాయని తెలిపారు. జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, దొరలు మరియు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగిన చారిత్రాత్మక నల్లగొండ గడ్డపై జరుగుతున్న ఈ మహాసభలను రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతు సంఘం ప్రధాన డిమాండ్లు:

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల రద్దు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వ్యాపార ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలి.

గిట్టుబాటు ధర: స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతు పంటకు పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయం వచ్చేలా కనీస మద్దతు ధర కల్పించాలి.


సబ్సిడీల పెంపు: ప్రపంచంలోని 35 దేశాల నుండి మన దేశం వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది. ఆయా దేశాల ప్రభుత్వాలు అక్కడి రైతులకు ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. అదే తరహాలో మన దేశంలోనూ రైతులకు వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులపై సబ్సిడీలను భారీగా పెంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాల్గొన్న నాయకులు, కార్మికులు:

ఈ కార్యక్రమంలో చింతపురి లక్ష్మణ్, తోకరి శ్రీనివాస్, బుర్ర రాగులయ్య, మాసాడి తిరుపతి, మాసాడి చిన్న తిరుపతి, కొమ్మ శంకర్, ఆయిల శంకర్, కొండు రాములు, రుకుంబాపు, పుట్ట సురేష్, బుద్ధారి శంకర్, దుర్గం నాన్నయ్య, మొగిలి, రామగిరి వరలక్ష్మి, ఊరడి సరిత, దుర్గం లక్ష్మి తదితర నాయకులు, వ్యవసాయ కూలీలు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన.. గిత్తే గజానన్ పార్టీ సభ్యత్వం రద్దు

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు



గుడిహత్నూర్: నవంబర్ 13(జనం సాక్షి) పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారనే కారణంతో గుడిహత్నూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గిత్తే గజానంద్ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేశారు. గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ తన వైఖరిలో మార్పు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగు రామన్న ఆదేశాల మేరకు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచనల ప్రకారం గిత్తే గజానంద్ పార్టీ అధికారిక సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీకి వ్యక్తుల కంటే సిద్ధాంతాలు, క్రమశిక్షణ, ఐక్యతే ముఖ్యమన్నారు. పార్టీ పేరు చెప్పుకుంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని, క్రమశిక్షణను ఉల్లంఘించే వారికి మాత్రం తగిన మూల్యం తప్పదని తెలిపారు.

83 మంది లబ్ధిదారులకు
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



సారంగాపూర్, నవంబర్ 12 (జనం సాక్షి) సారంగాపూర్ మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.83,09,628 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను బీజేపీఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభుత్వ అధికారులు కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆలూర్ గ్రామంలో వరి కొనుగోలు
కేంద్రాన్ని ప్రారంభించిన బీజేపీఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



సారంగాపూర్, నవంబర్ 12 (జనం సాక్షి) సారంగాపూర్ మండలంలోని ఆలూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకునేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సందర్భంగా బీజేపీఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు రైతులకు మరో శుభవార్త తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 89 గోదాములు మంజూరైనట్లు వెల్లడించారు. మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్ ఆయా గ్రామాల సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కృషితో డివిజన్‌లో ప్రమోషన్లు

శ్రీరాంపూర్(జనంసాక్షి) నవంబర్ 13:గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కృషితో శ్రీరాంపూర్ డివిజన్‌లో వివిధ క్యాటగిరీలకు సంబంధించి 420 ప్రమోషన్లు సాధించినట్లు యూనియన్ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, ఎస్కే బాజీ సైదా తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్ఆర్పీ ఓసీపీలో ఆరుగురు హెల్పర్లకు ప్రమోషన్లు సాధించామని, అన్ని గనుల క్యాంటీన్లలో కుక్, వెండర్, క్యాంటీన్ బాయ్‌లకు ప్రమోషన్లు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొట్టే కిషన్ రావు,మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.

పేదలకు భరోసాగా చేయూత పెన్షన్లు



రెబ్బెన ,నవంబర్13 (జనంసాక్షి): అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం గంగాపూర్ రైతు వేదికలో పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత వారి జీవనానికి అండగా నిలవనుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో పాటు డీపీఓ, ఎంపీడీఓ, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాపూర్ గ్రామపంచాయతీకి చెందిన అనిశెట్టి అనన్య, అనిశెట్టి లావణ్యలకు సర్పంచ్ వెంకటేశం చారి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై గ్రామస్తులకు అవగాహన
ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణానికి ముందుకు రావాలి



కుబీర్, నవంబర్ 13, (జనంసాక్షి): కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ తండా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఏపీఓ హరిలాల్ సూచనల మేరకు సర్పంచ్ క్రాంతి రాజ్ చౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున భవిష్యత్తులో నీటి ఎద్దడి నివారణకు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, పంట కుంటలు నిర్మించుకునేందుకు రైతులు ముందుకు రావాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని వివరించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్‌కు సర్పంచ్ క్రాంతి రాజ్ చౌహాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

నూతన చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ



కెరమెరి, నవంబర్ 13 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పెన్షన్ పథకం కింద కెరమెరి మండల వ్యాప్తంగా మంజూరైన 407 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ పత్రాలను శుక్రవారం కేస్లాగూడ రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే, చైర్మన్‌లతో కలిసి ఎంపీడీవో సాయిరాం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో నాగార్జున గౌడ్ ఇతర అధికారులు, లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో
ఘనంగా 'ఫుడ్ ఫెస్టివల్' వేడుకలు



ఖానాపూర్ రూరల్ నవంబర్ 13 (జనం సాక్షి): కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఫుడ్ ఫెస్టివల్' కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ గాండ్ల కీర్తి శ్రీనివాస్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగుల రమేష్ మాట్లాడుతూ నేటి కాలంలో చిన్నారులకు పౌష్టికాహారం, ఆహారపు అలవాట్లు మరియు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ యొక్క ఆవశ్యకతను చక్కగా వివరించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల వంటకాలను ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బాలల దినోత్సవం సందర్భంగా
గ్రామసభలో పాల్గొనాలని సర్పంచ్ విస్తృత ప్రచారం



తాండూర్ , నవంబర్ 13(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మాదారం గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు నిర్వహించనున్న గ్రామసభను విజయవంతం చేయాలని సర్పంచ్ కృష్ణపల్లి లక్ష్మణ్ గ్రామస్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వాడవాడలా తిరుగుతూ ప్రజలను స్వయంగా ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధి, బాలల హక్కులు మరియు సంక్షేమంపై గ్రామసభలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుంచి గ్రామస్థులు, యువత, మహిళలు మరియు పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అందరి అభిప్రాయాలు ఎంతో ముఖ్యమని సర్పంచ్ కృష్ణపల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు.

శీర్ష గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కౌటాల నవంబర్ 13 జనం సాక్షి రాబోయే రోజుల్లో ప్రతి కాలనీలో సీ సీ రోడ్‌లు నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్ మల్లేష్ అన్నారు. మండలంలోని శీర్ష గ్రామంలో శుక్రవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమం లో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గోలేటిలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు



రెబ్బెన ,నవంబర్13 (జనం సాక్షి): గోలేటిలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి 71వ అండర్-19 బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమారం తిరుపతి తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన జట్లు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు హనుమకొండ జిల్లా కమలాపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-19 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటాయని వెల్లడించారు. వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ (9381662413), మీడియా ఇన్‌చార్జి కుమ్మరి మల్లేష్ (9618660833), కుందారపు నరేష్ (8340979589)ను సంప్రదించాలని సూచించారు.

అడవి సారంగాపూర్‌లో ప్రీ స్కూల్ విద్యపై అవగాహన
గిరిజన సంప్రదాయాలపై వివరణ



ఖానాపూర్ రూరల్ 13 నవంబర్ (జనం సాక్షి): మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం, ప్రీ స్కూల్ విద్యపై ప్రదర్శన ఏర్పాటు చేసి గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడంతో పాటు గిరిజనుల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వంటకాల విశిష్టతను వివరించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి అంకుశ్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం. ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్ మాధవిలత, ఆయా లక్ష్మీబాయి, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నెల 16 నరేంద్రచార్య మహారాజ్ రాక

కాగజ్ నగర్ ఎస్పీయం మైదానంలో కార్యక్రమం



భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం

కౌటాల నవంబర్ 13 జనం సాక్షి ఆధ్యాత్మిక వెలుగులు విరజిమ్మే అరుదైన సందర్భానికి కాగజ్‌నగర్ పట్టణం వేదిక కానుంది. జగద్గురు రామానందాచార్య స్వామి నరేంద్రాచార్య జీ మహారాజ్ ఈ నెల 16న కాగజ్‌నగర్‌కు విచ్చేయనున్నారు. స్వామీజీ రాకతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి నెలకొననుండగా, ఆయన దర్శనం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో ప్రత్యేక దర్శన, ఆధ్యాత్మిక మార్గదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి భక్తులకు స్వామీజీ దర్శనం కల్పించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు వెల్లడించారు.

స్వామీజీ దర్శనం భక్తులకు పుణ్యప్రదం..

జగద్గురు నరేంద్రాచార్య మహారాజ్ ఈ ప్రాంతానికి విచ్చేయడం తమకు ఎంతో శుభపరిణామమని భక్తులు భావిస్తున్నారు. స్వామీజీ పాదస్పర్శతో ఈ ప్రాంతం పుణ్యభూమిగా మారుతుందని, ఆయన దర్శనం జీవితంలో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నమ్మకంతో భగవంతుడిని ఆరాధించే వారికి గురువుల మార్గదర్శనం ఎంతో అవసరమని, స్వామీజీ రూపంలో దైవానుగ్రహాన్ని దర్శించుకునే అవకాశం లభిస్తుందని భక్తులు పేర్కొంటున్నారు.

భక్తులకు మార్గదర్శనం.. పాశ దీక్ష కార్యక్రమం..

ఈ నెల 16న నిర్వహించనున్న కార్యక్రమంలో స్వామీజీ భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేయడంతో పాటు పాశ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే దర్శన కార్యక్రమానికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. స్వామీజీ ఆశీస్సులు పొందడంతో పాటు ఆయన బోధనలను ఆలకించి ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని తెలిపారు. జగద్గురు నరేంద్రాచార్య మహారాజ్ సంస్థానం, ఉపపీఠ్ పూర్వ విదర్భ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామీజీ దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేయాలి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ రాజ్, ప్రణాళిక శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన పేట మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంను ప్రారంభించడం జరుగుతుందని, అదే రోజు అన్ని గ్రామపంచయతీలలో, మున్సిపాలిటీలలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని, దరఖాస్తుపై కుటుంబ పెద్ద సంతకం తీసుకోవాలని తెలిపారు. ఈ పథకానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై వయసు 19 నుండి 59 సంవత్సరాలలోపు గలవారు అర్హులని తెలిపారు. ఈ పథకంపై జిల్లాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, టామ్ టామ్ చేయించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలో, 2 మున్సిపాలిటీలలో ఈనెల 19వ తేదీన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రతి గ్రామపంచాయతీ, ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఈ పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తిరుపతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన పెద్దలు భారీ సంఖ్యలో తరలిరావాలి: జిల్లా కలెక్టర్ కె. హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి): కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం నిర్వహించనున్న భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి, జన జాతీయ గౌరవ దివస్ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆదివాసీ విప్లవ వీరుడు, గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆదివాసీ గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు గిరిజన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు బికావున జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ గిరిజన జాతి పెద్దలు, యువత మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

భీమన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



ఖానాపూర్ రూరల్ 13 నవంబర్ (జనం సాక్షి): పట్టణంలోని భీమన్న స్వామి ఆలయాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. భీమన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నిమ్మల రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్, నాయకులు దొనికేని దయానంద్, అంకం రాజేందర్, పంబాల భీమన్న, మేష సతీష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 16నుండి జిల్లా ఐడీఓసి కార్యాలయంలో ప్రత్యేక 'పిల్లల ప్రజావాణి' కార్యక్రమం

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకుఈ నెల 16.11.2026 సోమవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించే సాధారణ ప్రజావాణి కార్యక్రమంతో పాటు ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పాలనాధికారి కె. హరిత, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐ.డి.ఓ.సి. కార్యాలయంలోని సాధారణ ప్రజావాణి వేదిక వద్దనే పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక 'పిల్లల ప్రజావాణి' సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లల హక్కుల ఉల్లంఘన, వారి భద్రత, రక్షణ, విద్య, ఆరోగ్యం, పోషకాహారం అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై పిల్లల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి నమోదు చేస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. సత్వర పరిష్కారం, గోప్యత పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేందుకు సురక్షితమైన, సున్నితమైన వాతావరణాన్ని కల్పిస్తామని, వారి వివరాలు, గౌరవానికి భంగం కలగకుండా పూర్తి గోప్యత పాటిస్తూ సంబంధిత శాఖల ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని జిల్లా పాలనాధికారి తెలిపారు. జిల్లాలోని బాలబాలికలు తమ సమస్యలు, ఇబ్బందులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి కె. హరిత కోరారు.



వైభవంగా శ్రీ గోదా కృష్ణ మందిర ప్రథమ వార్షికోత్సవం

వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, దివ్య కల్యాణం గోదాదేవి భక్తి తత్వాన్ని వివరించిన ఆలయ ప్రధానార్చకులు



ఖానాపూర్ రూరల్ 13 నవంబర్ (జనం సాక్షి): పట్టణంలోని విద్యానగర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ గోదా కృష్ణ మందిర ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజలు, శ్రీ గోదా రంగనాథ సహిత శ్రీనివాస కల్యాణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, నవకలశ స్నపనం, మహానివేదన, హారతి, మంగళాశాసనం, తీర్థగోష్ఠి తదితర కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ప్రధానార్చకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ.. గోదాదేవి భక్తి తత్వం, శ్రీకృష్ణ పరమాత్మ లీలలు ప్రతి ఒక్కరికీ భక్తిమార్గంలో స్ఫూర్తినిస్తాయని అన్నారు. గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలు భక్తులకు ఆధ్యాత్మిక చింతనను కలిగిస్తాయని వివరించారు. ఆలయ ప్రతిష్ఠాపన జరిగిన నాటి నుంచి భక్తుల సహకారంతో పర్వదినాలు, ఆచార్యుల తిరునక్షత్ర మహోత్సవాలు, భగవన్నామ సంకీర్తనలు, దివ్యప్రబంధ పారాయణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ధనుర్మాస పూజలు, తిరుప్పావై పారాయణం తదితర వైష్ణవ సంప్రదాయ కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ దంపతులు, నిర్మల్ జిల్లా వికాస తరంగిణి అధ్యక్షుడు దాస్యం విజయకుమార్ దంపతులు, వేదపండితులు విశ్వనాథ్ ఆచార్యులు, సేనాపతి కృష్ణచంద్ర ఆచార్యులు, గోదా గోష్ఠి సభ్యులు కొత్తపల్లి సురేష్ కుమార్, ప్రకాష్ సింధు, గోలి మాధవి, గీత, కొండాడి అరుణ, సంధ్య, కిరణ్ కుమార్, మమత, వాణి పాల్గొన్నారు.

